నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023 | NALGONDA | పేజీలు : 12 PAGES




హాలియాలో సభాస్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మధ్య పేజీల్లో..

# 14న హాలియాలో సీఎం కేసీఆర్ సభ

## ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు

- అనుముల సమీపంలో సభ
- స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు జనం సన్నద్ధం
- సాగర్ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమంటూ ప్రజల విశ్వాసం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఈ నెల 14న నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలో పర్యటించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొననున్నారు. అందుకోసం ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అనుముల సమీపంలో సభా స్థలంతోపాటు పార్కింగ్ ఇతర సౌకర్యాల కోసం విశాలమైన ప్రదేశాన్ని ఎంపిక చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే సంకేతాలు కనిపిస్తుండడంతో అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం సభా స్థలాన్ని, పార్కింగ్ ప్రదేశాలను ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి పరిశీలించారు. సభకు మరో రెండ్రోజులే ఉండడంతో ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్11(నమస్తే తెలంగాణ)*



మిర్యాలగూడలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రచారానికి పెద్ద ఎత్తున హాజరైన జనం



మిర్యాలగూడలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

# పేదల అభ్యున్నతే బీఆర్ఎస్ ధ్యేయం

- హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- అభివృద్ధి పనులతో మారిన గ్రామాలు, పట్టణాలు
- మరింత అభివృద్ధికి మరోసారి గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

2లో..

# బీఆర్ఎస్‌లోకి పాల్వాయి స్రవంతి

## నేడు మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక

- సోనియాగాంధీకి రాజీనామా లేఖ
- బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన మంత్రి జగదీశ్‌రెడ్డి
- మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా స్రవంతి
- మునుగోడులో కాంగ్రెస్‌కు భారీ షాక్
- కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్ సంస్థలా మారింది : పాల్వాయి స్రవంతి

8లో..



మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో పాల్వాయి స్రవంతి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మునుగోడు ఉప ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. పార్టీ పెద్దల తీరు నచ్చక, డబ్బుంటేనే టికెట్లు అన్న ధోరణితో విసిగి, కార్పొరేట్ సంస్థలా మారిన పార్టీలో ఇమడలేక పోతున్నానంటూ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి పంపారు. రాజీనామా విషయం తెలిసిన మంత్రి జగదీశ్ రెడ్డి పాల్వాయి స్రవంతి ఇంటికెళ్లి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన స్రవంతి ఆదివారం ఉదయం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నట్లు వెల్లడించారు. స్రవంతి నిర్ణయంతో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్లైంది.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)*

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



చిట్యాల మండలం వనిపాకల రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

- సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం
- కాంగ్రెస్ గ్యారంటీలన్నీ మాయమాటలే..
- చిట్యాల మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి, చిరుమర్తి లింగయ్య ప్రచారం
- చిరుమర్తికి లారీ ఓనర్ల యూనియన్ సంపూర్ణ మద్దతు

9లో..



నల్లగొండలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి

# బీఆర్ఎస్‌తోనే నల్లగొండ అభివృద్ధి

- రూ.వందల కోట్లతో పట్టణాన్ని మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- కోమటిరెడ్డి ఎన్నికల టూరిస్టు నాయకుడు..
- ఏడాది పొడవునా ఇక్కడ ఉండేది నేను
- డబ్బు సంచుల కోసం పార్టీ మారిన వారికి బుద్ధి చెప్పాలి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

3లో..